

# ప్రజాశక్తి


## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

శనివారం 14-06-2025 పేజీలు : 7


వరంగల్ : బ్యాంకులు కచ్చితంగా అమలుచేస్తున్న సిబిల్ స్కోర్ నిబంధన రైతులకు ఇబ్బందికరంగా మారిం ది. ఆర్‌బీఐ నిబంధన పేరుతో పం టరుణాలకు సైతం సిబిల్ స్కోర్‌ను బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. సిబిల్ స్కోర్ కనీసం 700 నుంచి 650 పాయింట్లు ఉంటేనే రైతులకు సైతం రుణాలు, ఇతర రుణాలు ఇస్తున్నారు. సిబిల్ నిబంధనతో రైతులు రుణాల కోసం ఇబ్బందిపడుతున్నారు. సిబిల్ స్కోర్ నిబంధనతో ప్రధానంగా చిన్న,సన్నకారు రైతులు రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది. రుణాల రికవరీలో మూడేళ్ల ట్రాక్ రికార్డ్ చూస్తున్నామని, ఆ రికార్డు సరిగా ఉంటే రైతులకు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా రుణాలు ఇస్తున్నామని బ్యాంకర్లు చెబుతున్నా రు.గత రుణాల చెల్లింపుల్లో ఒకటి, రెండు నెలల వ్యత్యాసం ఉన్నా రుణాలు మంజూరు చేస్తున్నామని పేర్కొంటున్నారు. అయితే చిన్న, సన్నకారు రైతులు చాలామందికి ట్రాక్ రికార్డు ఉండడం లేదు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో రుణమాఫీ పథకం దశలవారీగా అమలు చేయడంతో పంటరుణాలు పొందిన రైతులందరికీ రుణాల మాఫీకి ఐదేళ్ల సమయం పట్టింది. అదేవిధంగా వడ్డీల భారమూ ఎక్కువైంది. దీంతో పలువురు చిన్న, సన్నకారు రైతులు వడ్డీలు చెల్లించలేక, రుణాలు రెన్యువల్ కూడా చేయించుకోలేకపోయారు. దీంతో ఫెనాల్టీలు కలుపుతూ వచ్చిన బ్యాంకర్లు ఆ రైతుల ఖాతాలను డీఫాల్ట ర్ కింద, నిరర్థక ఆస్తుల కింద ప్రకటించారు. దీంతో ఇటీవల జరిగిన రుణమాఫీ పథకంలో సైతం ఈ రైతుల పేర్లను జాబితాల్లో చేర్చకపోవడంతో వారంతా రుణమాఫీ పథకానికి దూరమయ్యారు.

- 650పాయింట్లు ఉంటే నే రుణం ఇస్తామంటున్న బ్యాంకులు
- మూడేళ్ల రికవరీ ట్రాక్ రికార్డు ను చూడనున్న బ్యాంకర్లు
- కలవరపడుతున్న చిన్న, సన్నకారు రైతులు
- రుణమాఫీ పథకంతో సిబిల్ స్కోర్ పడిపోయిందనే వాదన




# రైతులకు.. సిబిల్ గుబులు

## మత్స్యకారులకు తెప్పలు,వలల పంపిణీ చేసిన మంత్రి సీతక్క

- జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచాలి
- మత్స్యకారుల సామాజిక ఆర్థికస్థితిని మెరుగుపర్చుకోవాలి - పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

4 లో..



## గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




4 లో..

## మదర్సా కు 10 క్వింటాళ్ల బియ్యం అందించిన కేకే బ్రదర్స్



**మరిపెడ,జూన్13(ప్రజాజ్యోతి):**
మరిపెడమున్సిపల్‌శివారులోఉన్నమదర్సా అరబియా ఇమ్దాదుల్ బాలుర పాఠశాలకు కేకే కన్స్ట్రక్షన్ అధినేతలు కేకే బ్రదర్స్ డాక్టర్ ఖలీల్,డాక్టర్ ఖాదర్ లు తమ తల్లి గారైన స్వర్గీయ గౌసియా బేగం పేరుమీద10 క్వింటాల్స్ బియ్యం శుక్రవారం డొనేట్ చేశారు.మదర్సా అరబియా ఇమ్దాదుల్ బాలుర పాఠశాల మదర్స నజీమ్ మౌలానాబదియుజ్జమా నోమాని మాట్లాడుతూ ఈ మదర్సా కు కేకే బ్రదర్స్ 10కింటోళ్ల బియ్యం అందించడం అభినందించే విషయమని అని అన్నారు.కేకే బ్రదర్స్ లో ఒకరైన డాక్టర్ ఖలీల్ మాట్లాడుతూ..మదర్సాలో పేద,బీద,అనాధ పిల్లలు చదువుతూ విద్యార్థులు ఉర్దూ తో పాటు తెలుగు, ఇంగ్లీషులో విద్య నేర్చుకుంటున్న మదర్స విద్యార్థులకు మా వంతు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.

## నైతిక విలువలు లేని నాయకునివి నీవు

**- ఏ పార్టీతోని ఎదిగావో గుర్తుంచుకో పుట్ట మధు**

**- నాపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు**

**- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 13 (ప్రజాజ్యోతి):** నైతిక విలువలు లేని నాయకునివి నీవని ఏ పార్టీ తోనీ నీవు ఎదిగావో గుర్తుపెట్టుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ మూలానే ఈ స్థాయికి చేరానని కాంగ్రెస్ పార్టీ తనను ఎన్నడూ విస్మరించలేదని పార్టీలో తనకు అత్యున్నత స్థానంతో పాటు సరైన గుర్తింపు ఉందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు అన్నారు. గురువారం రోజు మంథని లో మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ కాంగ్రెస్ నాయకులపై కపటప్రేమ నాటిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అన్యాయం జరిగిందని అర్థంలేని ఆరోపణలు చేస్తున్నాడని ఆయన అన్నారు. కేవలం తన ఉనికిని కాపాడుకోవడానికి మంథని నియోజకవర్గంలో తనకు స్థానం లేదని తెలిసి ఉనికి కోసమే ఈ తప్పుడు ప్రకటనలు చేస్తూ కాంగ్రెస్ నాయకులపై కపట ప్రేమ నటిస్తున్నాడని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు 1984 సంవత్సరంలోనే మహాదేవ సమితి కోఆప్షన్ సభ్యునిగా ఆనాటి నాయకుడు శ్రీపాదరావు అవకాశం కల్పించినాడని జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు గా, మరియు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించారని కాంగ్రెస్ పార్టీ నుంచి రెండుసార్లు మహాదేవపూర్ గ్రామ సర్పంచిగా అవకాశం కల్పించారని తనకు కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ వల్లనే వచ్చిందని అదేవిధంగా మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి సైతం ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబు తనకు ఇప్పించినాడని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో తాను సీరియర్ నాయకునిగా గుర్తింపు ఉందని అదేవిధంగా మంత్రి శ్రీధర్ బాబు తనను గుర్తిస్తు, ఉన్నతమైన స్థానం ఇస్తున్నాడని అదేవిధంగా పార్టీలో తనకు సముచితమైన న్యాయం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మంథని నియోజకవర్గంలో సీనియర్ నాయకులకు న్యాయం జరగటలేదని పుట్ట మధుకర్ అన్నదాంట్లో వాస్తవం లేదని ఈ ప్రాంతంలో ప్రతి ఒక్క నాయకునికి సరైన సమయంలో సరైన విధంగా అవకాశం కల్పించిన ఘనత మంత్రి శ్రీధర్ బాబు దేనని ఆయన అన్నారు.



# పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలి

**- మరిపెడ సిడిపిఓ ఎల్లమ్మ**

**- మరిపెడ ఓసీ అంగన్వాడీ సెంటర్ లో - అమ్మ మాట.. అంగన్వాడీ బాట**

**మరిపెడ,జూన్13(ప్రజాజ్యోతి):**
ఐదేండ్ల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సిడిపిఓ ఎల్లమ్మ అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓసి అంగన్వాడీ సెంటర్ లో అమ్మ మాట..అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిధిలోని కాలనీల్లో ర్యాలీ నిర్వహించి గర్భిణీలకు ఆహ్వానం పలికారు. అనంతరం అంగన్వాడీ టీచర్ ముదిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలోసిడిపిఓఎల్లమ్మమాట్లాడుతూ గర్భిణులు,బాలింతలు, మూడేండ్లు నిండిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.చిన్నారుల్లో జ్ఞాపకశక్తి పెంపొందించేందుకు వారితో అక్షరాలను సులభంగా గుర్తుపట్టేలా విద్యను ఆట పాటలతో నేర్పించనున్నట్లు తెలిపారు. చిన్నారులు రక్తహీనత,పౌష్టికాహారం లోపం అధిగమించేందుకు ప్రతి రోజు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందించే బాలామృతంలో అనేక పోషక విలువలు ఉన్నాయన్నారు.పిల్లల తల్లిదండ్రులు బాధ్యతగా తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు.అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న ఫ్రీ స్కూల్ గురించి చిన్నారుల తల్లులకు వివరించారు.ఈకార్యక్రమంలోసూపర్వైజర్ రాజ్యలక్ష్మి,అంగన్వాడీ టీచర్ పుష్ప,ఆయా ఉప్పలమ్మ, గర్భిణులు,బాలింతలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం మా మంత్రి సీతక్క



**కొత్తగూడ జూన్ 13 ప్రజాజ్యోతి:**
విద్య, వైద్యం, ఆరోగ్యం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిప్రతి మహిళ స్వయం సహాయక మహిళా పొదుపు సంఘంలలో సభ్యురాలుగా చేరాలి.దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కశుక్రవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం, అంగన్వాడీ పిల్లలకు అక్షర అభ్యాసం, గోవిందాపురం గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ తదితర కార్యక్రమాల నిమిత్తం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ తో కలిసి రాష్ట్ర మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం తమ బాధ్యత అన్నారు. గత 10 సంవత్సరాలలో పేదవారికి ఇండ్లు నిర్మించే పథకం ఎవరు ప్రవేశపెట్టలేదని ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి నిర్మాణం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది ఇందిరమ్మ పథకం అని మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల మంజూరు నిర్మాణాలు కొనసాగుతున్నాయని, దశలవారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్వయం సహాయక మహిళా బృందాలలో సభ్యురాలుగా ఉన్నవారికి వడ్డీ లేని రుణాల ద్వారా ఇండ్ల నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్క మహిళలు స్వయం సహాయక బృందాలలో చేరి ఆర్థిక అభివృద్ధి చెందాలని కుటుంబానికి చేయూతగా ఉండాలని కోరారు.ఇప్పటికే మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం గ్రామ ఐక్య సంఘాలకు మహిళ పొదుపు సంఘాలకు బస్సు రుణాలు, పెట్రోల్ పంపులు, రైస్ మిల్లులు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, మంజూరు, వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందన్నారు. స్కూల్ యూనిఫార్మ్స్ స్టిచ్చింగ్ కోసం మహిళల సంఘాలకు జతకు 75 రూపాయల చొప్పున అందించి అటు వారి ఆర్థిక అభివృద్ధి ఇటు పిల్లలకు చదువుతను అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్లు నిర్మాణం ఉండగా ఏజెన్సీ ప్రాంతమైన మన జిల్లాకు మరిన్ని కలిపి రావడం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకొని దశలవారీగా బిల్లులు పొందాలని ఆమె కోరారు.ప్రభుత్వం విద్య, వైద్యం, ఆరోగ్యం, కోసం ప్రత్యేక కార్యచరణ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అందులో భాగంగానే ప్రతి అంగన్వాడి కేంద్రానికి పౌష్టిక ఆహారం అందిస్తూ ఎగ్గు బిర్యానీ నూతన మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందన్నారు.అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు కాస్మోటిక్ చార్జీలు అత్యధిక శాతం పెంచిన ప్రభుత్వం మనదే అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం, డిగ్రీ కాలేజ్ , పాకాల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పాకాల కొత్తగూడం గంగారం వరకు సాగు నీరును ఇవ్వడం కోసం ప్రత్యేక కార్యచరణ చురుకుగా కొనసాగుతుందని తెలిపారు.అంతకుముందు మండలంలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన గోవిందాపురం నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం చేశారు. బోయ రజిత– శ్రీను, దంపతుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు సన్న బియ్యం, రైతు బంధు, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, తదితర పేదల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క వెంట జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, ప్రత్యేక అధికారి సురేష్, గంగారం కొత్తగూడా మండలాల తహసిల్దారులు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు సిబ్బంది ఉన్నారు.

# 39వ డివిజన్ లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పర్యటన

**- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**





**వరంగల్ సిటీ,జూన్ 13(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 39వ డివిజన్ లోని శాఖరాసికుంట, విద్యానగర్లో సిసి రోడ్డు పనులకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ అండర్ రైల్వే గేట్ ప్రాంతం మురికి కాలువలతో కూడి భారీ వర్షాలు కురిసినప్పుడు ముంపునకు గురవుతుందని, దానికి శాశ్వత పరిష్కారానికి మంత్రివర్యులు కొండా సురేఖ అన్ని చర్యలు తీసుకున్నారని తెలిపారు. వరంగల్ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఈ సందర్భంగా తెలిపారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే నా లక్ష్యం అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఏ ఒక్కరికి కూడా న్యాయం చేయలేదని కానీ ప్రజా ప్రభుత్వం వచ్చినాక ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కతేరాశాల వేణు గోపాల్, బాసాని శ్రీనివాస్, ముత్యాల విజయ్, కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మెన్ శామంతుల శ్రీనివాస్, రావుల విజయ రాంచందర్, రాధిక, కవిత, మెడిది రజిత తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తవ్వకాలను ఆపాలి

**- వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు**



**వాజేడు, జూన్ 13,(ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోగల ధర్మవరం గ్రామ సమీపంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో గల పట్టా ల్యాండ్ ఇసుక క్వారీలో అక్రమంగా ఆరు మీటర్ల నుండి ఏడు మీటర్ల లోతు వరకు ఇసుకను తీసి తరలిస్తున్న ఇసుక కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం నాయకులు శుక్రవారం ఇసుక క్వారిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వాడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ పట్టా ల్యాండ్ ఇసుక క్వారీ చట్టం ప్రకారం సుమారు రెండు మీటర్ల లోతు వరకు ఇసుకను తీయాలని ప్రభుత్వం అనుమతులు ఇస్తే కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగ ఏడు మీటర్ల లోతు వరకు ఇసుకను తీసి తరలిస్తున్నారని, ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, దీనివలన గోదావరి ఒడ్డున ఆనుకుని ఉన్నటువంటి పంట పొలాలు గోదావరి వరదలు వచ్చినప్పుడు వరదలకు కొట్టుకుపోయే పరిస్థితులు ఉన్నాయని, ప్రతి సంవత్సరం సుమారు వందల ఎకరాలలో ఒడ్డు కొట్టుకుపోయి ఇసుక మేటలలో కలిసిపోతున్నాయని, కావున ఉన్నతాధికారులు తక్షణమే ధర్మారం ఇసుక క్వారిని పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుకను తీసే విధంగా చూసి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో దశలవారిగా ఉద్యమాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్ర దామోదర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గగ్గూరి రమణయ్య, మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, ధర్మవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు గౌరారపు సర్వేశ్వరరావు, మండల కోశాధికారి పానెం సురేష్, రాష్ట్ర నాయకులు అల్లి సూరిబాబు, బొల్లె సూర్యం, బొల్లె శ్రీరాములు, వాజేడు మండల ఉపాధ్యక్షుడు తునూరి రఘుబాబు, సంఘం యువ నాయకులు బొల్లె దేవ, అయ్యవారిపేట గ్రామ కమిటీ ప్రెసిడెంట్ గార రాంబాబు, దర్ర రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# వేడుకగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**జనగామ(కొడకండ్ల)జూన్ 13 (ప్రజాజ్యోతి):** మండలంలోని హక్యతండా గ్రామపంచాయతీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై. గ్రేస్ కజియారాణి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. హైదరాబాద్ కు చెందిన గాయపు బాల్ రెడ్డి కుటుంబం విద్యార్థులకు స్కూలు బ్యాగులు, పలకలు, షూలు, బలపాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రజిత, ఉపాధ్యాయులు శ్రీవణ్య, పండితులు దక్షిణామూర్తి, ఏడబ్ల్యూటి, సిఆర్ పి , విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అమాయక ప్రజలే అతని పెట్టుబడి

**పలువురి గుర్తింపు పత్రాలతో మోసాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్**

**10 లక్షల విలువ చేసే పది ద్విచక్ర వాహనాల స్వాధీనం**




**వరంగల్ సిటీ, జూన్ 13 (ప్రజాజ్యోతి):** సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో పలువురు తెలిసిన అమాయక ప్రజల గుర్తింపు పత్రాలతో మోసాలకు పాల్పడ్డ వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన శుక్రవారం మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలలోకెళితే నగరంలోని కొత్తవాడ ప్రాంతానికి బిట్ల సందీప్(30) కొంత కాలం క్రితం రెడీమేడ్ వస్త్ర దుకాణం తెరిచాడు. అది సరిగా నడవకపోవడంతో ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో తనకు తెలిసిన అమాయక ప్రజల నుండి వారి యొక్క ఆధార్ కార్డ్ లు, పాన్ కార్డ్ లు తీసుకొని షో రూమ్ లో కొత్త ద్విచక్ర వాహనం కొంటున్నాను దానికి సాక్ష్యం గురించి మీ గుర్తింపు పత్రాలు అవసరం అని చెప్పేవాడు. ఇలా పలువురి వద్ద నుండి ఆధార్ కార్డ్ లు, పాన్ కార్డ్ లు సేకరించి ఆటోమొబైల్ షో రూమ్ ల నుండి వారి పేర్లపై పది కొత్త హోండా యాక్టివా వాహనాలను వివిధ ఫైనాన్స్ కంపెనీల ద్వారా తీసుకొన్నాడు. ఆధార్ కార్డ్ లు ఇచ్చిన వారికి వారిపేరుపై ఫైనాన్స్ తీసుకున్న విషయం చెప్పకుండా అట్టి వాహనాలను సదరు బిట్ల సందీప్ కొంతమంది కి ఇట్టి వాహనాలు దసరా ఆఫర్ కి చెందినవని, దళిత బంధు కి చెందినవని, ఈ ఆఫర్ ల గురించి షో రూమ్ వారికి మాత్రమే తెలుసంటూ అమ్మేవాడు. ఇలా అట్టి పది వాహనాలను కొంతమంది దగ్గర రూ.70 వేలు తీసుకొని ఒక్కొక్క వాహనాన్ని అమ్మి రిజిస్ట్రేషన్ కూడా చెపిస్తానని మోసపూరిత మాటలు చెప్పేవాడు. తీసుకున్న వాహనాలకు నెలవారి వాయిదాలు కట్టకపోవడంతో ఫైనాన్స్ కంపెనీ వాహనాల యొక్క రిజిస్ట్రేషన్ దారులకు మెసేజ్ లు పంపగా ఇట్టి విషయం బహిర్గతం అయినది. దీంతో మోసపోయిన బాధితులు మట్వాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. విచారణ చేసిన పోలీసులు కావున నిందితుణ్ణి అరెస్ట్ చేసి అట్టి పది వాహనాలను సీజ్ చేయనైనది. అందులో తొమ్మిది ఆక్టివా వాహనాలు, ఒక టీవీఎస్ జూపిటర్ వాహనం కలదు. వీటి విలువ పది లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. కేసును చేదించిన మట్వాడ పోలీసులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, డీసీపీ సలీమా, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ అభినందించారు.

# మత్స్యకారులకు తెప్పలు, వలల పంపిణీ చేసిన మంత్రి సీతక్క

**- జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచాలి**

**- మత్స్యకారుల సామాజిక ఆర్థికస్థితిని మెరుగుపర్చుకోవాలి - పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగుజిల్లాలోచేపలఉత్పత్తినిపెంచుతూ,మత్స్యకారులసామాజికఆర్థికస్థితినిమెరుగుపర్చుకోవాలని,పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటిసరఫరా,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు.శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో యుఎస్ టి,నిర్మాణ్ సంస్థ ఆధ్వర్యంలో జీవంతరావు పల్లి గ్రామంలోని ముదిరాజ్ కులానికి చెందిన కుటుంబాలకు 25 తెప్పలు చేపలుపట్టే వలలు రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. జీవంతరావుపల్లి గ్రామంలో అధికంగా ఉన్న మత్యకారులకు నిర్మాణ్ సంస్థవారు తెప్పలు,వలలు అందించడం చాలా అభినందిందనీయమని నిర్మాణ్ సంస్థ వారికి అభినందించారు.జీవంత రావుపల్లి గ్రామాన్ని ప్రభుత్వ పథకాల అమలులో పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎన్నుకుని ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోస,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డుల మంజూరు,ములుగు మున్సిపాలిటీలో కలవడం గ్రామానికి డబుల్ రోడ్డు, సెంటర్ లైటింగ్ తో అభివృద్ధి జరుగుతుందని గ్రామాన్ని మోడల్ గ్రామంగా నిర్మించుకుని అందరూ ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలని అశాభావం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్ మాట్లాడుతూ..తమ గ్రామానికి కావలసిన ప్రతి పథకాన్ని అమలు చేయిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి సీతక్కకు మా గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేకధన్యవాదాలు తెలుపుతున్ననని సంతోషాన్ని వ్యక్త పరిచారు.ఈ కార్యక్రమంలోనిర్మాణ్సంస్థప్రతినిధులు,సంబంధితఅధికారులు,ప్రజాప్రతినిధులు,పిఏసిఎస్చైర్మన్లు,డైరెక్టర్లు,గ్రామస్తులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 15 నుండి 30 వరకు గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**వరంగల్ జిల్లా కలెక్టరేట్జూన్ 13 (ప్రజా జ్యోతి):** శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా కలెక్టరేట్ లో ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పీఎం జనమన్) నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మాన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ్ మహా అభియాన్) డి.ఏ.జే.జి.యూ.ఏ (దరతి ఆభా జనజాతి గ్రామ ఉత్కర్ష అభియాన్) కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్న 15 మండలాలైన నల్లబెల్లి మండలంలోని కన్నారావుపేట, గోవిందపురం గ్రామాలు, రాయపర్తి మండలంలోని పోతిరెడ్డిపల్లి జగన్నాధపల్లి గ్రామాలు , గీసుగొండ లోని నంద నాయక్ తండా, నర్సంపేటలోని రాజుపేట్, ఖానాపూర్లోని డబీర్ పెట్, మంగలవారి పేట, చెన్నారావుపేట లోని అమినాబాద్, ఎల్లారిగూడెం, నెక్కొండ మండలంలోని పత్తిపాక, గొట్లకొండ, బొల్లికొండ, పర్వతగిరి మండలంలోని నారాయణపూర్, రావూరు గ్రామాలను ఎంపిక చేసుకున్నామని, ఆయా గ్రామాల్లో ప్రజలందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆయుష్మాన్ కార్డ్, రేషన్ కార్డు కిసాన్ కార్డు, ఇతర సదుపాయాలను కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలందరికీ ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం అందించేందుకు అవసరమైన మీసేవ సెంటర్ తో సహా సంబంధిత గ్రామాలలో జూన్ 15 నుండి జూన్ 30వ తేదీ వరకు క్యాంప్ ఏర్పాటు చేయాలని, అర్హులకు ఎవరికైనా రేషన్ కార్డు లేని పక్షంలో వారిచే దరఖాస్తు చేయించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో అంగన్ వాడి కేంద్రాలలో టీచర్ హెల్పర్ అందుబాటులో ఉన్నారా లేదా పరిశీలించాలని " లేని పక్షంలో ఖాళీలు భర్తీ చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. 6 సంవత్సరాల లోపు గల పిల్లలకు పౌష్టికాహారం అందుతుందో డబుల్ చేక్ చేయాలని అన్నారు. మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం క్రింద 100 శాతం టీకాలు వేయించాలని 102 వాహనాల వినియోగం పరిశీలించాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి సెంబర్ వచ్చేలా చూడాలని అన్నారు. ప్రజలందరికీ జన్ ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాలు తెరవాలని, పీఎం విశ్వకర్మ ముద్ర స్టాండప్ ఇండియా వంటి వివిధ పథకాల కింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. 100 రోజుల ఉపాధి హామీ పని అమలు తీరు పరిశీలించాలని, జాబ్ కార్డులు లేని అర్హులకు కార్డు లు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సౌజన్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీవో లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఊగ మునితను పరామర్శించిన ఎమ్మెల్యే

**యశస్విని ,ఝాన్సీ రెడ్డి**

**రాయపర్తి జూన్ 13, ప్రజా జ్యోతి:**రాయపర్తి మండలం,పెరికేడు గ్రామానికి చెందిన మండల మహిళా అధ్యక్షురాలు ఊగ మునిత ,మామయ్య ఉగా ఎల్లయ్య ,ఆనారోగ్యంతో శుక్రవారం మరణించగా వారి పార్దివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,ప్రగాడ సానుభూతి తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి.ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన తహసిల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

**దాసరి రాము, బోడ మురళి నాయక్**

**చెన్నారావుపేట జూన్ 13 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండల నూతన బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ అబిద్ అలీ ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వరంగల్ రూరల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దాసరి రాము శుభాకాంక్షలు తెలియజేశారు.



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలి

**–జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా కలెక్టరేట్జూన్ 13 (ప్రజా జ్యోతి):**వర్షాకాలం జిల్లాలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ (సీజనల్ వ్యాధులు) ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల పై పీపీటీ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం కావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డులో మీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇండ్లలో ఉన్న నీటి నిల్వలను గుర్తించి మాపింగ్ చేసి, నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. ప్రతి మంగళ, శుక్ర వారాలలో డ్రైడే కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. వాటర్ లాగిన్ పాయింట్ల ఆయిల్ బాల్, గంబుషియా చేపలు వేయాలన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ద వహించాలని, అధికంగా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై గ్రామ సభలలో సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితి గతులను తెలుసుకొవాలని, ముఖ్యంగా పిల్లలు, 60 ఏళ్ల పైబడిన వృద్ధుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి అనుమానితుల నుండి రక్తనమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపించాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్టులు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న పాడైపోయిన భవనాలు, పాతబడిన భవనాలను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, డిఆర్డీఓ కౌసల్య దేవి , జెడ్పి సీఈఓ రామిరెడ్డి,జిల్లా మలేరియా అధికారి రజిని, డిబిసిడిఓ పుష్పలత, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించండి

**- జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, డీఈఓ జ్ఞానేశ్వర్ కు టీ.ఎస్.జే.యూ(ఎన్.యూ.జే.ఐ) వినతి పత్రం అందజేత**

**వరంగల్ సిటీ, జూన్ 13(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్ట్ ల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ టీ.ఎస్.జే.యూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు యూనియన్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, జిల్లా విద్యా శాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్.జే.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల



అనిల్ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగపురి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఈద శ్రీనాథ్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**-వ్యవసాయ అధికారి రాంజీ, ఎస్ఐ తిరుపతి**

**బయ్యారం,జూన్ 13. ప్రజా జ్యోతిః** ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తు ఎరువుల దుకాణాలు నిర్వహించుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి రాంజీ హెచ్చరించారు.శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రాంజీ, ఎస్సై తిరుపతితో కలిసి కొత్త పేట-గంధంపల్లి ఆగ్రోస్,శ్రీ దివ్య విత్తన,ఫెర్టిలైజర్స్ దుకాణాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాక్ రిజిష్టర్లను, ఇన్వాయిస్లు, రిజిస్ట్రేషన్ పత్రాలను, లైసెన్స్ పత్రాలను, స్టాక్ వివరాలను, స్టాక్ బోర్డు, గోదాంలను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ అనుమతి లేని బిటి3 ప్రతిరకం విత్తనాలను షాపులో నిల్వచూపిన, రైతులకు అమ్మచూపిన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులకు విత్తనాలు అమ్మితే బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని బిల్లుపై రైతు సంతకం తప్పనిసరి అని, స్టాక్ బోర్డ్ రైతుకు కనిపించే విధంగా షాపులో అమర్చాలని,



స్టాక్ బోర్డుపై ఉన్న స్టాక్ రిజిష్టర్ లో సరిపడేలా ఉండాలన్నారు. గడువుదాటిన విత్తనాలను రైతుకు అమ్మజూపితే లైసెన్స్ లను రద్దు చేస్తామని, ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

# నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ నరేందర్ జన్మదినం సందర్భంగా నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**బయ్యారం,,జూన్ 13. ప్రజా జ్యోతిః** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలానికి చెందిన ఇల్లందు నియోజక వర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బయ్యారం మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు మండ నాగరాజు, చెరుకుపల్లి నాగమణి - నర్సయ్య దంపతుల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు చెందిన మీసాల బుజ్జి గౌరమ్మ,బాల్యం చంద్రమ్మ,బచ్చలి సునీత,పొదిల్ల మానస లకు నిత్యావసర సరుకులతో పాటు,25 కేజీల రైస్, కూరగాయలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి- కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీయువజనకార్యదర్శితమ్మిశెట్టివెంకటపతి,బరిగెలఉపేందర్,అలెక్స్,ప్రశాంత్,నాగరాజు,అనిల్,రాకేష్,అశోక్,గోపి,గణేష్,ముని,



నవీన్,గణేష్,నవీన్,అఖిల్,సందీప్,సాయికుమార్,నవీన్,కృష్ణ,గణేష్,చంటి,సాయి,ప్రనీష్,మున్నా తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి జూన్ 13 (ప్రజాజ్యోతి) :** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో గల ఈవీఎం గోదాంను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. ఈవీఎం వీవీ ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్ల నిర్వాహణలో పారదర్శకంగా వ్యవహరించాలని, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి బి. భాస్కర్, బిఆర్.ఎస్ పార్టీ నుండి ఆర్. రవి, బిజెపి పార్టీ నుండి ఏ.విజయ భాస్కర్, సిపిఐ (ఎం) పార్టీ నుండి జోగు ప్రకాష్ , ఇతర ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కి ఏసీబీ నోటీసులు కక్ష సాధింపే

**-తీవ్రంగా ఖండించిన ఎంపీ రవిచంద్ర**

**వరంగల్ సిటీ, జూన్ 13 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు ఏసీబీ



మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. ఫార్ములా-ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ ను విచారించడం చట్ట వ్యతిరేకమని, కక్ష సాధింపులో భాగమనే ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని వ్యాఖ్యానించారు.హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని ఎంపీ వద్దిరాజు వివరించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ,కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక

**-బయ్యారం తహశీల్దార్ నాగరాజు**

**బయ్యారం,,జూన్ 13. ప్రజా జ్యోతిః** మహబూబాద్ జిల్లా బయ్యారం



మండలంలోని వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికై ఇండ్లను నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందచేయనున్నట్లు స్థానిక తహశీల్దార్ సి.హెచ్.నాగరాజు తెలిపారు.శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే వారికీ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ఇందిరమ్మ ఇండ్లకు తహసీల్దార్ జారీచేసే కూపన్ల ద్వారా అందుబాటులో ఉన్న ఇసుక ర్యాంపుల నుండి ఉచితంగా ఇసుక తెచ్చుకోవచ్చని ఈ అవకాశాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంబంధిత పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ ఏఈ యొక్క లెటర్ తప్పనిసరిగా తీసుకోనీ తహశీల్దార్ కార్యాలయంలో ఇచ్చినయెడల వారికి ఇసుక కూపన్లు ఇవ్వడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు.

# విమాన ప్రమాద మృతుల ఆత్మకు శాంతి చేకూరాలి

**- తిరుమల ప్రభాకర్ రెడ్డి**

**బయ్యారం,జూన్ 13. ప్రజా జ్యోతిః** గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల బయ్యారం మండల



కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.నివాసాల ప్రాంతం మీద విమానం కూలడంతో జరిగిన ఘోర ప్రమాదంలో ప్రయాణికులు,సామాన్యులతో సహా వైద్య విద్యార్థులు మరణించడం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.తమ ఆప్తులను కోల్పోయి శోకతప్త హృదయులైన కుటుంబ సభ్యులకు ప్రభాకర్ రెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.పవిత్రమైన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# జాతీయ లోక్ అదాలత్ పై రైతులకు అవగాహన

**-రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం షేక్.**

**ఎల్కతుర్తి జూన్ 13 (ప్రజా జ్యోతి):**
జాతీయ వ్యాప్తంగా శనివారం నిర్వహించనున్న లోక్ అదాలత్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీఐ) వరంగల్ అర్బన్ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీమ్ షేక్ సూచించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం లోని సెర్ప్ కార్యాలయంలో రైతులకు స్థానిక బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రైతులకు ఇచ్చే రుణాలు, బ్యాంకు ద్వారా అందుతున్న సేవలను వివరించారు. శనివారం జాతీయ వ్యాప్తంగా లోక్ అదాలత్ ఉన్నదని, వరంగల్, హన్మకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, మేనేజర్లు ఆధ్వర్యంలో జరిగే లోక్ అదాలత్ లో పాల్గొని మొండి బకాయిలను పరిష్కరించుకోవాలని




ఎల్కతుర్తి ఎస్ బీ ఐ బ్రాంచ్ మేనేజర్ దేవుసింగ్ సూచించారు. కార్యక్రమం లో ఏపీఎం రవీందర్, సీసీ లు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన అప్పయ్యపల్లి విద్యార్థులు

**-పదిమంది గురుకుల పాఠశాలలకు ఎంపిక**

**- పాఠశాల ఉపాధ్యాయులను అభినందించిన గ్రామస్థులు**

**గణపురం ప్రజాజ్యోతి జూన్13:**
గణపురం మండలం అప్పయ్యపల్లి పాఠశాలలో చదువుతున్న పదిమంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలు రాసి గురుకుల పాఠశాలలకు ఎంపికైన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను గ్రామస్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి , దోమల రాజయ్య ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం ఉంటే అద్భుతమైన ఫలితాలు వస్తాయని.ఈ విధంగా జిల్లాలో ఎక్కడ ఫలితాలు రాలేదని విద్యార్థులకు సీట్లు రావడంలో కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది రాకేష్ రెడ్డి సహోపాధ్యాయుడు శేఖర్ లను గురుకులసీట్లు పొందిన



విద్యార్థులు సాయి చైత్రిక రష్మిక . సంఘవి అక్షయ మను శ్రీ ప్రభాస్తి నీతు శ్రీ .శివానిప్రణయ్ సాయి చరణ్ లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులుగా నాగేంద్ర

**పరకాల, జూన్ 13, ప్రజా జ్యోతి**
టిడబ్ల్యూజేఎఫ్ అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులుగా గూడెల్లి నాగేంద్ర ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన జిల్లా మహాసభల్లో నాగేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా నాగేంద్ర



మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు నాగేంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు.జర్నలిస్టు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా విభాగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు నాగేంద్రకు అభినందనలు తెలియజేశారు.

# మహిళల ఆరోగ్యమే.. ఇంటి ఆరోగ్యం

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..**

**జమ్మికుంట,జూన్13( ప్రజాజ్యోతి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సి.డి.ఏం.ఎ ఆదేశాల మేరకు 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మహిళలకు, పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్ వో చందు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్, మెప్మా జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ శ్రీవాణిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ హెల్త్ క్యాంపులో ప్రతి మహిళ, పారిశుద్య కార్మికులు వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ వైద్య పరీక్షల్లో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపు ఉదయం నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద పెద్ద పట్టణంలోని ఆసుపత్రిలో వేలాది రూపాయలు వెచ్చించి ఓపికగా ఉంటారు.



అదేవిధంగా ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులో ప్రతి ఒక్కరు ఓపికగా ఉండి వైద్య పరీక్షలు నిర్వహించి ముందుకు తీసుకొని వెళ్ళాలన్నారు. మన ఆరోగ్యం మన ఓపిక అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటి డి.ఎం. అండ్ హెచ్ వో చందు మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళలను దృష్టిలో పెట్టుకొని మహిళా వైద్యులతో ఈ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు.

## సమిష్టిగా కృషి చేసి ప్రపంచ శాంతి కొరకు పాటుపడాలి

**ఆత్మకూరు, జూన్ 13 (ప్రజాజ్యోతి)::**ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి కొరకు పాటుపడాలని అఖిల భారత హనుమాన్ ప్రచారకులు గాదెపాక రాములు స్వామి అన్నారు. ప్రపంచ శాంతి, భారతదేశంలో ఉగ్రవాద నిర్మూలన నినాదంతోఅఖిల భారత హనుమాన్ ప్రచారకులు, ఉపాసకులు ఉత్తమ పూజారి అవార్డు గ్రహీత గాదెపాక రాములు స్వామి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 108 శైవ 108 వైష్ణవాలయాలను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో గురువారం మండల కేంద్రంలోని శివాలయం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం ను దర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రపంచంలోనే హిందూ ధర్మం గొప్పదని అన్నారు. భారతదేశంలో ఉగ్రవాదం పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్న దని అన్నారు. హిందూ ధర్మం కొరకు తారతమ్యాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.



## దామెర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం

**-మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ**




**ఎల్కతుర్తి జూన్ 13 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో శుక్రవారం రోజున మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణదామెర ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. అక్షరాలు దిద్దించారు, వల్లించారు,ముందుగా పాఠశాలలో నూతనంగాఒకటో తరగతి లో అడ్మిషన్లు తీసుకున్న తల్లిదండ్రులకు చిన్నారులకు పుష్పగుచ్ఛాలి ఇచ్చి పాఠశాల బృందముస్వాగతం పలికారు,ఈ కార్యక్రమం లోగెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి,ప్రధానోపాధ్యాయులు,అలివేణి,తిరుపతి,ఉపాధ్యాయుల ు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లు,సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాఠశాల శ్రేయోభిలాషులు పాల్గొనడం జరిగింది.

## “పాటల పల్లకిలో…”పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే




**చొప్పదండి, జూన్ 13(ప్రజా జ్యోతి):**
జిల్లా కేంద్రంలోని కళాభారతిలో ఆదివారం జరగనున్న పాటల పల్లకిలో.. పోస్టర్ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమ కవి గాయకుడు కిషోర్, టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర నాయకుడు రఘు, తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. “పాటల పల్లకిలో 12 గంటలు” కార్యక్రమానికి హాజరుకావాలని కళాకారులు ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో కళాకారులు జలపతి, గనికంటి కుమార్, సదానందం, సంజీవ్ కుమార్, మధు, డోలక్ రాజు, నగేష్, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులను పరిశీలించిన నోడల్ అధికారి అన్నపూర్ణ





**పరకాల జూన్ 13 (ప్రజా జ్యోతి) :**
పరకాల పురపాలక సంఘం వందరోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా 12వ రోజు శనివారం పురపాలక సంఘం నోడల్ అధికారి అన్నపూర్ణ మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ మున్సిపల్ పరిధిలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. పురపాలక సంఘ కార్యాలయం నందు స్వయం సహాయక సంఘాలు మెప్మా సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేష్100 రోజులప్రణాళికలో స్వయం సహాయక సంఘాల నేర్ప సిబ్బంది అవలంబించనున్న పాత్రను నోడల్ అధికారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం సిబ్బంది మరియు పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటలో పాల్గొన్న డిఈఓ వాసంతి






**పరకాల, జూన్ 13, ప్రజా జ్యోతి**
పరకాల మండలంలోని, ప్రాథమిక పాఠశాల, పరకాల పట్టణంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సాముహిక అక్షరాబ్యాసం, ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి డి. వాసంతి అతిథిగా పాల్గొన్నారు. పాఠశాలలో అక్షరాభ్యాసం చేయించి అతిథుల చేతుల మీదుగా పిల్లలకు ఉచిత పాఠ్య పుస్తకాలు,ఏకరూప దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న సెక్టోరియల్ అధికారి సుదర్శన్ రెడ్డి , పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎంఈఓ రమాదేవి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పరకాల మధు , పాఠశాల శ్రేయోభిలాషులు మార్క ఉమా రఘుపతి గౌడ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి ప్రభుత్వం పెద్ద పీఠ

**ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య**

**పాఠ్యపుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజన సౌకర్యం**

**భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్**

**గణపురం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాసం**



**గణపురం ప్రజా జ్యోతి జూన్ 13**
విద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని ప్రభుత్వం విద్యార్థుల కోసం ఉచిత పాఠ్యపుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పిస్తుందని భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ అన్నారు. శుక్రవారం జయశంకర్ బడిబాటలో భాగంగా గణపురం ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ ల ఆధ్వర్యంలో విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఉప్పలయ్య అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ దుడపాక రజిత, జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు దేసు సతీష్, కుమార్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు
# స్వీకరించిన స్నేహ శబరీష్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : జూన్ 13, ప్రజా జ్యోతి**



హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా స్నేహ శబరీష్ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పూల మొక్కలు, పుష్పగుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కామారెడ్డి పల్లిలో భూభారతి రెవెన్యూ సదస్సు




**పరకాల జూన్ 13 (ప్రజాజ్యోతి) :**
పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో పరకాల తహసీల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో భూ సమస్యలను అన్నదాతలు 48 మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన భూభారతి ఆర్ వో ఆర్ చట్టం భూ సమస్యల భూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి. మండల సర్వేయర్ విజయ్ కుమార్ ధరణి ఆపరేటర్ రఘు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ అరుణను కలిసిన ఆర్ పి సంగీత



**పరకాల, జూన్ 13, ప్రజాజ్యోతి**
ఇటీవలే ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ తెలంగాణ చైర్ పర్సన్ గా ఎంపికైన మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణను హనుమకొండ జిల్లా పర్యటనలో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన హన్మకొండ జిల్లా బిజెపి నాయకురాలు సంగీత.

# నేడు విద్యుత్ అంతరాయం

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 13 :** 14.06.2025 రెండవ శనివారం రోజున 33/11కేవీ గణపురం, చెల్పూర్ కొండపూర్ సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమత్తులు జరుగుతున్నాయి, కావున అట్టి సబ్ స్టేషన్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులకు ఉదయం 8:30 గంటల నుండి మధ్యానం 12:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ తెలిపారు.